# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం | 7 జూలై 2024 | పేజీలు 8


## అమిత్ షాపై కేసును ఉపసంహరించుకున్న హైదరాబాద్ పాతబస్తీ పోలీసులు

- ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘించారంటూ అమిత్ షా, కిషన్ రెడ్డి సహా పలువురిపై కేసు
- పాతబస్తీలోని మొఘల్‌పురా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- ఉద్దేశపూర్వకంగా కోడ్ ఉల్లంఘన జరగలేదని తాజాగా ఉపసంహరణ

-2 లో






# పరదాల చాటున..!

# దర్జాగా పనులు..!



### పరదా తొలిగింది..! బండారం బయటపడింది..!

### ముడుముపులు చెల్లించిన అక్రమార్కులు..! ఊరుకుంటారా..?పనులు చేసుకుంటారుగా..!

**మాధవ్ పత్తి..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 6:**

దుండిగల్ మున్సిపల్ అధికారులు ప్రజలకు ఏ మేరకు సేవ చేస్తున్నారో ఏమోకానీ..! అక్రమ నిర్మాణ దారులకు మాత్రం సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని స్పష్టమవుతుంది.. మల్లంపేట్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన కూల్చివేతలు కేవలం ప్రశ్నించే వారికి..! వార్తల ప్రచురణల కోసమేనని తేటతెల్లం అయింది..తాతారావుకు చెందిన ఐదంస్తుల అక్రమ నిర్మాణం కూల్చివేతల్లో మహిళ అడ్డుకోవడంతో, పాక్షిక చర్యలతో సరిపెట్టారు.. కూల్చివేసిన మరుసటి రోజే పనులు షురూ చేశారు.. ఈ విషయాన్ని కమిషనర్ కల్వకుంట్ల, టిపిఎస్ సంజునా, స్థానిక చైన్‌మెన్ సతీష్ దృష్టికి తీసుకెళ్ళినా..! వారం రోజులుగా చర్యలు శూన్యం.. ఎవరో అవగాహన లేని అధికారులు ఇచ్చిన సలహా ప్రకారం, ఆదివారం స్లాబు వేసుకుంటే చర్యలు ఉండవట అదే వారి ధీమా..! అందుకే గత మంగళవారం నుండి తాతారావు చకచకా శరవేగంగా పనులు చేపడుతున్నది చూడవచ్చు.. ఇంకో ప్రత్యేకత ఏమిటంటే..? కౌన్సిలర్ అక్రమ గేటు నిర్మాణానికి ఏ మేరకు ముట్టాయో కానీ..! మున్సిపల్ అధికారుల మూడు రోజుల కూల్చివేతల్లో గేటు నిర్మాణం లేదంటే..! బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు అంటే కమిషనర్ సారుకు ఎంత స్పెషల్ అనేది..! లోకల్‌బాడి అదనపు కలెక్టర్ గమనించాలి..! మున్సిపల్ వ్యవస్థ ఇంత దారుణంగా తయారవుతుందని "పెన్ పవర్" దినపత్రిక కథనాలతో పలుమార్లు దృష్టికి తీసుకెళ్ళినా సంబంధిత ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు..

- మల్లంపేట్ మాదాసు రామచంద్ర కాలనీలో ప్రజాప్రతినిధి సిఫార్సుల కట్టడాలు..!
- కౌన్సిలర్ రోడ్డుకు అడ్డంగా అక్రమంగా గేటు నిర్మాణంపై కమిషనర్ ఉదాసీనత..
- అవగాహనలేని టౌన్‌ప్లానింగ్ అధికారులు.. డాక్యుమెంట్‌లకు "కాల్‌ఫర్ చేశారట"..!
- పత్రాలు మున్సిపల్ వేసిన రోడ్డుకా..? గేటు నిర్మాణానికా..?
- ఏడాదిన్నరగా ఇదే సమాధానం చెబుతున్న ఏఈ ప్రవీణ్..!
- లంచాలకు అలవాటుపడిన అధికారులు.. సవాలక్ష బోగస్ సమాధానాలు..
- తమ జాగే అంటున్న కౌన్సిలర్..! అప్రోచ్ రోడ్డు లేకుండా..! ఇళ్ళు ఎలా నిర్మించారో ప్రశ్నించలేరా..?



అక్రమ నిర్మాణంలో పనిచేస్తున్న కూలీ..

-2లో



మల్లంపేట్ మాదాసు రామచంద్ర కాలనీలో అక్రమ నిర్మాణం..

## కాంగ్రెస్ ప్రభుత్వం..! కక్ష పూరిత ధోరణితో వ్యవహరిస్తోంది..!

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద..



కే.పి.వివేకానంద .. కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు..

- సీఎం రేవంత్‌రెడ్డి నగరాభివృద్ధిని విస్తరించి..! పార్టీలో చేరికలపై దృష్టి పెట్టారు..!
- హైదరాబాద్ మహానగరంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాప్రతినిధులే లేరని వ్యాఖ్య..
- జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ ఆధిపత్యం చెలాయించడానికి చూస్తున్నారు..
- రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తూ..! ప్రజా సమస్యలు పక్కన పెడుతున్నారు..
- జీహెచ్ఎంసీలో కార్పొరేటర్‌లు లేనప్పటికీ మేయర్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నిక..

-3 లో

## కవితపై సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై ఈ నెల 8న విచారణ

- మద్యం పాలసీ కేసులో జూన్ 7న కవితపై సీబీఐ ఛార్జిషీట్
- మద్యం పాలసీ రూపకల్పనలో కవితను ప్రధాన సూత్రధారిగా పేర్కొన్న సీబీఐ
- ఈ ఛార్జిషీట్‌పై ఎల్లుండి విచారించనున్న రౌస్ అవెన్యూ కోర్టు




హైదరాబాద్ పెన్ పవర్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై ఈ నెల 8న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. మద్యం పాలసీ కేసుపై కోర్టు

-4 లో

# పరదాల చాటున..! దర్జాగా పనులు..!


పెన్ పవర్
ఢిల్లీ హైకోర్టులో ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు
పెన్ పవర్ తెలంగాణ రౌండప్
మల్లంపేట్ మాదాసు కాలనీలో.. మున్సిపల్ కూల్చివేతలు..!


పెన్ పవర్
మల్లంపేట్ మాదాసు కాలనీలో.. మున్సిపల్ కూల్చివేతలు..!


పెన్ పవర్
ధరణి పెండింగ్ దరఖాస్తులను.. త్వరితగతిన పరిష్కరించండి..


పెన్ పవర్ తెలంగాణ రౌండప్
మల్లంపేటలో ఒప్పంద..! అక్రమ నిర్మాణాలు..!


పెన్ పవర్
మల్లంపేట్‌లో ఒప్పంద..! అక్రమ నిర్మాణాలు..!





ఏడాదిన్నరగా కూల్చివేయని కౌన్సిలర్ ఇంటికి రోడ్డుకు అడ్డంగా గేటు నిర్మాణం..

## ఆదివారం స్లాబు నిర్మాణం.. అనువైన దినం..

దుండిగల్ మున్సిపల్ అధికారుల తీరు మారదు..! అక్రమ నిర్మాణదారుల నైజం మారదు.. మున్సిపాలిటీలో అక్రమ కట్టడాల సంఖ్య రోజురోజుకు పెరిగి పోతోంది.. ఇందులో నేతల సిఫార్సులు కొన్ని అయితే..! మరికొన్ని నాయకులవే..! తాజాగా చర్యలు పాక్షికంగా ఉండటంతో మల్లంపేట్ మాదాసు కాలనీ తాతారావుతో పాటు మరో రెండు అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు.. అయితే తాతారావు ఐదంస్తుల నిర్మాణానికి ప్రజాప్రతినిధి ఫోన్ కాల్‌తో పాక్షిక చర్యలు చేపట్టారని సమాచారం.. అందుకే మళ్ళీ ఎవరైనా వస్తే సదరు ప్రజాప్రతినిధితో ఫోన్ చేయించవచ్చని ధీమా కాబోలు.. గత వారం రోజులుగా యధేచ్ఛగా పనులు చేస్తున్నారు.. ఎందుకంటే నేడు ఆదివారం కాబట్టి స్లాబు నిర్మాణానికి అనువైన దినంగా ఆరోపణలు వస్తున్నాయి.. ఫిర్యాదు చేసిన ప్రతిసారి పనులు చేసే కూలీలు కాదని, అందులోనే నివాసం ఉంటున్నారని మున్సిపల్ అధికారులు అవగాహనా లేమితో బుకాయిస్తూ వస్తున్నారు..ఏ నిర్మాణం అయినా అండర్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నప్పుడు, అందులో ఎవరూ నివాసం ఉండకూడదనే నిబంధనలు ఉన్నట్లు అధికారులకు, సిబ్బందికి తెలియకపోవడం బాధాకరం..

## కౌన్సిలర్ అక్రమ గేటుపై చర్యలెప్పుడు..?

మల్లంపేట్‌లో గత సోమవారం, మంగళ,బుధవారం మూడు రోజుల పాటు కూల్చివేతలు చేపట్టిన దుండిగల్ మున్సిపల్ అధికారులు.. మున్సిపల్ నిధులతో వేసిన రోడ్డుకు, కౌన్సిలర్ మాదాసు వెంకన్న అడ్డంగా గేటు నిర్మాణం తోపాటు.. ఒక బోర్‌వెల్ కూడా వేశారు.. మాదాసు కాలనీలో మొత్తం మూడు బోర్‌వెల్ వేశారని పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనాలతో, ఏఈ ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు తీసుకోలేదు.. ఒకవేళ గేటు నిర్మాణం అక్రమం కాదు, సక్రమమేనని చెప్పమని ఏఈని ప్రశ్నించగా..! అక్రమమే అంటూనే కమిషనర్ కలవడం లేదని సాకులతో కాలయాపన చేస్తున్నారు.. అక్రమ గేటుపై ఇంజనీరింగ్ విభాగం నుండి టౌన్‌ప్లానింగ్ అధికారులకు అధికారికంగా చర్యలకు ఒక లేఖను ఇవ్వాలి.. ఏడాదిన్నరగా మెమో ఇవ్వడానికి ఏఈ వెళ్ళితే కమిషనర్ తీసుకోవడం లేదని ఏఈ ప్రవీణ్ చెప్పడం విడ్డూరంగా ఉంది..

## అమిత్ షాపై కేసును ఉపసంహరించుకున్న హైదరాబాద్ పాతబస్తీ పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రమంత్రులు అమిత్ షా, కిషన్ రెడ్డిలపై మొఘల్‌పురా పోలీస్ స్టేషన్‌లో దాఖలైన కేసును పోలీసులు ఉపసంహరించుకున్నారు. లోక్ సభ ఎన్నికల సమయంలో అమిత్ షా, కిషన్ రెడ్డి పాతబస్తీలో ప్రచారం నిర్వహించారు. కోడ్ ఉల్లంఘించారంటూ పోలీసులు అప్పట్లో వారిపై కేసు నమోదు చేశారు. అయితే ఉద్దేశపూర్వకంగా కోడ్ ఉల్లంఘన జరగలేదని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మే 1వ తేదీన పాతబస్తీలో హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతకు మద్దతుగా అమిత్ షా ప్రచారం నిర్వహించారు. సభలో మాధవీలత మాట్లాడుతుండగా.. వేదికపైకి ఇద్దరు బాలికలు వచ్చారు. అమిత్ షా ఆ చిన్నారులను తన వద్దకు రమ్మంటూ సైగ చేయడంతో.. ఆ చిన్నారులు ఆయన వద్దకు వెళ్లారు. ఓ చిన్నారి చేతిలో ఉన్న బ్యానర్‌పై కమలం పువ్వు గుర్తు.. మరో ఇద్దరు చిన్నారుల చేతిలో ఆప్ కీ బార్ 400 సీట్లు అనే ప్లకార్డ్స్ ఉన్నాయి.

ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇది ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందంటూ, బీజేపీ నేతలపై కాంగ్రెస్ పార్టీ నేత జి. నిరంజన్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన ఈసీ... విచారణ జరపాలని పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. దీంతో, మొఘల్‌పుర పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 188 ఐపీసీ క్రింద కేసు నమోదు చేసిన పోలీసులు... ఏ1గా యమన్ సింగ్, ఏ2గా మాధవీలత, ఏ3గా అమిత్ షా, ఏ4గా కిషన్ రెడ్డి, ఏ5గా రాజాసింగ్‌తో పాటు పలువురిపై కేసు నమోదు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం..! కక్ష పూరిత ధోరణితో వ్యవహరిస్తోంది..!

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద..

- సీఎం రేవంత్‌రెడ్డి నగరాభివృద్ధిని విస్తరించి..! పార్టీలో చేరికలపై దృష్టి పెట్టారు..!
- హైదరాబాద్ మహానగరంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాప్రతినిధులే లేరని వ్యాఖ్య..
- జీహెచ్‌ఎంసీ పరిధిలో కాంగ్రెస్ ఆధిపత్యం చెలాయించడానికి చూస్తున్నారు..
- రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తూ..! ప్రజా సమస్యలు పక్కన పెడుతున్నారు..
- జీహెచ్‌ఎంసీలో కార్పోరేటర్‌లు లేనప్పటికీ మేయర్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నిక..



కే.పి.వివేకానంద .. కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 6:** హైదరాబాద్ మహానగరంలో ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యపూరిత ధోరణితో వ్యవహరిస్తోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద అన్నారు.. శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర ప్రజల పట్ల కక్ష్యపూరిత వైఖరిని అవలంబిస్తోందని అన్నారు.. నగరాభివృద్ధిని విస్మరించి విపక్షాలపై విరుచుకు పడుతుందని ఎమ్మెల్యే అన్నారు..

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతసేపు ఇతర పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులను చేర్చుకునే రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తూ..! ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు.. హైదరాబాద్ మహానగర పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి గెలవలేదని, మొత్తం బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, గెలవడంతో నగరాభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు.. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ తలమానికంగా ఉందని ప్రభుత్వం గుర్తించాల్సిందిగా ఎమ్మెల్యే వివేకానంద గుర్తు చేశారు.. హైదరాబాద్ మహానగర అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధిపై తప్పక ప్రభావం చూపుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించాలని అన్నారు.. కనీస మెజారిటీ లేకుండానే మేయర్, డిప్యూటీ మేయర్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం తప్పుడు సాంప్రదాయానికి తెరలేపుతోందని హెచ్చరించారు..ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాజకీయాలను పక్కకు పెట్టి అభివృద్ధిపై దృష్టి సారించకుంటే..! రానున్న రోజుల్లో ప్రతి వేదికపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.. తమను ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులుగా మా బాధ్యత అంటూ సమాధానమిచ్చారు..

# దుండిగల్ తాండాలో..ఉచిత వైద్య శిబిరం..

## ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన కౌన్సిలర్ శంకర్ నాయక్..

**దుండిగల్, పెన్ పవర్, జూలై 6:** దుండిగల్ మున్సిపల్ పరిధి 27వ వార్డు దుండిగల్ తాండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును.. స్థానిక కౌన్సిలర్ కౌన్సిలర్ శంకర్ నాయక్ ప్రారంభించారు.. వృద్ధులు మహిళాలు చిన్నపిల్లలు చెకప్ చేయించుకుని మందులు తీసుకున్నారు.. కౌన్సిలర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం గిరిజనులకు ఉచిత వైద్యాన్ని అందించేందుకు



ఉచిత వైద్య శిబిరంలో కౌన్సిలర్ శంకర్ నాయక్..

వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.. అనారోగ్యంతో ఎవరికైనా సర్జరీకి సంబంధించి ఆర్థికంగా ఇబ్బందులు



ఉంటే సంబందించిన వ్యాధి వివరాలు నమోదు చేయించుకోవాలని సమస్య ఉన్నవారు హాస్పిటల్‌కు వచ్చి ఉచితంగా ఆపరేషన్లుచేయించుకోవాలని డాక్టర్లు సూచించినట్లు కౌన్సిలర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో మహిళా మండలి నాయకురాలు శాంతా, స్థానిక నాయకులు రవీందర్ నాయక్, పాల్గొన్నారు..

## కవితపై సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై ఈ నెల 8న విచారణ

- మొదటి పేజి తరువాయి

ఈరోజు విచారణ జరిపింది. దర్యాప్తులో కొత్త కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయని ఈ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మద్యం పాలసీ కేసులో జూన్ 7న కవితపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. మద్యం పాలసీ రూపకల్పన కేసులో కవితను ప్రధాన సూత్రధారిగా సీబీఐ పేర్కొంది.

**మనీష్ సిసోడియాకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు**

మద్యం పాలసీ కేసులో మనీష్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని న్యాయస్థానం పొడిగించింది. ఈ నెల 15వ తేదీ వరకు కస్టడీని పొడిగించింది. తదుపరి విచారణను ఈ నెల 15వ తేదీకి వాయిదా వేసింది.

## శ్రీధర్ బాబును కలిసిన పలువురు ఎమ్మెల్యేలు

**మంత్రిని కలిసిన వారిలో సుధీర్ రెడ్డి, వివేకానంద గౌడ్, అరికెపూడి గాంధీ**

**ఇంకా కృష్ణారావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి కూడా...**

**జీహెచ్ఎంసీకి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబును శనివారం సాయంత్రం ఆరుగురు ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, వివేకానంద గౌడ్, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు ఉన్నారు.తమ తమ నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు సహకరించాలని మంత్రిని ఎమ్మెల్యేలు కోరారు. అభివృద్ధి పనుల ప్రతిపాదనలను మంత్రికి అందించారు. అలాగే, జీహెచ్ఎంసీకి నిధులు విడుదల చేయాలని వారు శ్రీధర్ బాబును కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జీహెచ్ఎంసీకి నిధులు విడుదల చేయలేదని వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావు నియామకం

**కేబినెట్ హోదాతో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా నియామకం**

**ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కేశవరావు**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ నాయకుడు కె.కేశవరావు నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ హోదాను కల్పించారు. కేబినెట్ హోదాతో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. కేశవరావు ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను కూడా రాజ్యసభ చైర్మన్ ఆమోదించారు.

# నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ : భట్టి



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. ఇవాళ సచివాలయంలో మంత్రి సీతక్కతో కలిసి బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఅ ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతా యన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడు తున్నారన్నారు. ఫీజు రీయింబ్స్ మెంట్ పథకం అందుబాటులోకి వచ్చాకి వేలాది మంది బీటెక్ పూర్తి చేసి స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

# చంద్రబాబు, రేవంత్ రెడ్డిల భేటీపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు

**తెలుగు ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలనే ఉద్దేశంతో భేటీ జరుగుతోందని వెల్లడి**

**మిలాఖత్ అంటూ మాట్లాడేందుకు బీఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలని విమర్శ**

**ముఖ్యమంత్రుల భేటీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని వ్యాఖ్య**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలు మళ్లీ అన్నదమ్ముల్లా కలిసి ఉండాలనే మంచి ఉద్దేశంతో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు చర్చలు జరపబోతున్నారని కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రం భౌగోళికంగా విడిపోయినప్పటికీ అందరం కలిసిమెలిసి... ఒక్కతల్లి పిల్లల్లా కలిసి ఉండాలని ముఖ్యమంత్రులు కోరుకుంటున్నారన్నారు. అందుకే ఈ సమావేశం జరుగుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ టీడీపీతో మిలాఖత్ అయిపోయిందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, అలా అనడానికి సిగ్గుండాలన్నారు. పార్టీలు వేరు... ప్రభుత్వాలు వేరు అని తెలుసుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు... తెలంగాణ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ పని చేస్తుందన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంట్రాక్టులు ఎవరికి ఇచ్చారో చెప్పాలన్నారు. ఆంధ్రా నుంచి మనకు రావాల్సిన వాటాలను నాడు కేసీఆర్ అడగడం మానేసి... కాంట్రాక్టుల పేరుతో తెలంగాణను అక్కడి వారికి దోచి పెట్టారని ఆరోపించారు. అలాంటి కేసీఆర్‌కు కాంగ్రెస్ పాలన గురించి, ముఖ్యమంత్రుల భేటీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఏపీతో సత్సంబంధాలు దెబ్బతినేలా, రెండు రాష్ట్రాల ప్రజల మధ్య నిత్యం ఏదో గొడవ జరిగేలా నాడు కేసీఆర్ వ్యవహరించారని ఆరోపించారు. కానీ ఈ రోజు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సదుద్దేశంతో కలుస్తున్నారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణను కేసీఆర్ కుక్కలు చించిన విస్తరాకులా మార్చారని ఆరోపించారు. పదేళ్ల పాటు కేసీఆర్ అన్ని సమస్యలను జటిలం చేశారన్నారు. ఆయన చేసిన పాపాలను ఇప్పుడు రేవంత్ రెడ్డి కడగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్ ప్రగతి భవన్‌కు వచ్చినప్పుడు లేదా కేసీఆర్ ఏపీకి వెళ్లినప్పుడు... వారు మాట్లాడుకున్న విషయం బయటకు తెలిసిందా? అని ప్రశ్నించారు. వారు గొంగడి కప్పుకొని మాట్లాడారని ఎద్దేవా చేశారు.

# మధ్యప్రదేశ్ అడవుల్లో వర్షంలో కూనలతో దక్షిణాఫ్రికా చీతా సందడి

**కునో నేషనల్ పార్క్ లో రికార్డయిన వీడియో**

**నెటిజన్లతో పంచుకున్న కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్**

**దేశంలో మొత్తం 26కు చేరిన చీతాలు, కూనల సంఖ్య**



**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన గామిని అనే చీతాతోపాటు దాని ఐదు కూనలు మధ్యప్రదేశ్ అడవుల్లో చిరుజల్లులను ఆస్వాదిస్తూ సందడి చేశాయి. మధ్యప్రదేశ్ లోని షియోపూర్ పరిధిలో ఉన్న కునో నేషనల్ పార్క్ లో తల్లీబిడ్డలు శుక్రవారం సరదాగా ఆడుకోవడం ఓ వీడియో కెమెరాలో రికార్డయింది. ఈ వీడియోను కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. 'ప్రకృతి తీసుకొచ్చే కాలానుగుణ మార్పుల మధ్య అవన్నీ కలిసి ఎప్పటికీ చెరిగిపోని కుటుంబ బాంధవ్యాలను అల్లుకుంటాయి' అంటూ భూపేందర్ యాదవ్ ఆ వీడియో కింద క్యాప్షన్ ను పోస్ట్ చేశారు. దక్షిణాఫ్రికాలోని స్వాలు కలహారి రిజర్వ్ ఫారెస్ట్ నుంచి గామిని అనే చీతాను కునో నేషనల్ పార్క్ కు తీసుకొచ్చారు. అది ఈ ఏడాది మార్చిన 10న ఐదు కూనలకు జన్మనిచ్చింది. దీంతో భారత్ లో పుట్టిన చీతా కూనల సంఖ్య 13కు చేరింది. అలాగే కునో నేషనల్ పార్క్ లో ఉన్న చీతాలు, వాటి కూనల సంఖ్య 26కు పెరిగింది. చీతాలు ఒత్తిడిరహిత వాతావరణంలో తిరిగేలా తోడ్పడుతున్న అటవీశాఖ సిబ్బంది, ఫీల్డ్ స్టాఫ్, వెటర్నరీ వైద్యులను కేంద్ర మంత్రి అభినందించారు.

ఈ ఏడాది జనవరిలో మరో ఆఫ్రికా దేశమైన నమీబియా నుంచి కునో నేషనల్ పార్క్ కు తీసుకొచ్చిన జ్వాలా అనే చీతా నాలుగు కూనలకు జన్మనిచ్చింది. వాస్తవానికి 1952లోనే భారతదేశంలో చీతాలు అంతరించిపోయాయి. కానీ 2022లో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ చీతా పేరుతో నమీబియా నుంచి 8 చీతాలను తీసుకొచ్చింది. అలాగే దక్షిణాఫ్రికా నుంచి 2023 ఫిబ్రవరిలో 12 చీతాలను కూడా తీసుకొచ్చి ఇవే అడవుల్లో ప్రవేశపెట్టింది.

అయితే నమీబియా నుంచి తెచ్చిన చీతాల్లో ఒకటి ఈ ఏడాది జనవరిలో కన్నుమూసింది. మొత్తంగా దేశంలో 2023 నుంచి ఇప్పటివరకు ఏడు పెద్ద చీతాలు, మూడు కూనలు మృత్యువాతపడ్డాయి.

# సాయంత్రం చంద్రబాబు-రేవంత్ రెడ్డి కీలక సమావేశం... తెలంగాణ డిమాండ్లివే!

**ప్రధానంగా షెడ్యూల్ 9, 10లలోని సంస్థల విభజనపై చర్చించే అవకాశం**

**7 మండలాలను తిరిగి తెలంగాణలో కలపాలని డిమాండ్**

**తీర ప్రాంతం, ఓడరేవుల్లో భాగం అడుగుతోన్న తెలంగాణ**





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా ఈరోజు సాయంత్రం ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు. పదేళ్లుగా పరిష్కారం కాని వివిధ అంశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లలో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. షెడ్యూల్ 9లోని మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోంశాఖ షీలా బీడే కమిటీని వేసింది. ఇందులో 23 సంస్థల పంపిణీపై ఏపీ, తెలంగాణల మధ్య ఏకాభిప్రాయం కదరలేదు. పదో షెడ్యూల్‌లోని 142 సంస్థల్లోని ముప్పై అంశాలపై వివాదం కొనసాగుతోంది. ఏపీ ప్రభుత్వం తమకు రూ.24 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని తెలంగాణ చెబుతోంది. కానీ తెలంగాణనే తమకు రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఏపీ చెబుతోంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విభజన అంశాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. మార్చిలో ఢిల్లీలోని ఏపీ భవన్ సమస్యను, ఇటీవల మైనింగ్ కార్పోరేషన్ నిధుల పంపిణీని పరిష్కరించుకున్నారు. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9లోని మొత్తం ఆస్తుల విలువలో రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరిన సంస్థల వాటా 0.7 శాతమేనని చెబుతున్నారు. ఏకాభిప్రాయం కుదరని సంస్థలే కీలకంగా ఉన్నాయి. అన్నింటిని కలిపి జనాభా నిష్పత్తిలో పంపిణీ చేయాలని ఏపీ డిమాండ్ చేస్తుండగా, తెలంగాణ మాత్రం అంగీకరించడం లేదు. ఎక్కడ ఉన్న సంస్థలు వారివే అని చెబుతోంది. షెడ్యూల్ 10లోని ఆస్తుల విలువ రూ.38 వేల కోట్లుగా అంచనా వేసినట్లుగా తెలుస్తోంది. షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లలో పేర్కొనని దాదాపు రూ.1,759 కోట్ల విలువైన మరో 12 సంస్థలపై ఏకాభిప్రాయం కుదరాల్సి ఉందని చెబుతున్నారు.

**తెలంగాణ డిమాండ్లివే...**

ఆర్డినెన్స్ ద్వారా ఏపీలో కలిపిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను తిరిగి తమ రాష్ట్రంలో చేర్చాలని తెలంగాణ డిమాండ్ చేస్తోంది. ఏపీకి 1000 కిలో మీటర్ల మేర విస్తారమైన కోస్టల్ కారిడార్ ఉన్నందున... ఈ తీరప్రాంతంలో తెలంగాణ భాగం కోరుతోంది. తెలంగాణకు ఓడరేవులు లేనందున కృష్ణపట్నం, మచిలీపట్నం, గంగవరం పోర్టుల్లో భాగం అడుగుతోంది. టీటీడీలో తెలంగాణకు భాగం ఉండాలని అడుగుతోంది. కృష్ణా జలాల్లో 811 టీఎంసీల నీటి లభ్యత ఉండగా... అంతర్జాతీయ నీటి పంపిణీ సూత్రం ప్రకారం క్యాచ్‌మెంట్ ఏరియా నిష్పత్తిలో నీటి పంపకాలు జరగాలని తెలంగాణ అడుగుతోంది. అదేవిధంగా తెలంగాణకు 558 టీఎంసీల నీటిని కేటాయించాలని కోరుతోంది. తెలంగాణ విద్యుత్ సంస్థలకు ఏపీ విద్యుత్ సంస్థలు వెంటనే రూ.24 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని తెలంగాణ డిమాండ్ చేస్తోంది. ఏపీకి చెల్లించాల్సినవి ఏమైనా ఉంటే... మేం సిద్ధమేనని తెలంగాణ అంటోంది.

# ఎర్ర చీమలతో చట్నీ! ఇన్ స్టాలో దుమ్మురేపుతున్న తయారీ వీడియో

**నెటిజన్లతో పంచుకున్న ఓ వ్లాగర్.. ఏకంగా 25 మిలియన్లకుపైగా వ్యూస్ లభ్యం**

**ఒడిశాలోని ఓ గిరిజన ప్రాంతంలో వీడియో చిత్రీకరణ**

**రుచిని ఆస్వాదించిన వ్లాగర్.. ఈ చట్నీకి జ్వరం తగ్గించే గుణం ఉందని స్థానికులు చెప్పినట్లు వెల్లడి**



**హైదరాబాద్ పెన్ పవర్:**సాధారణంగా మనం ఎర్ర చీమలను చూస్తేనే బెంబేలెత్తుతాం.. అవి కుడితే విపరీతమైన మంట పుడుతుందని వాటి జోలికి వెళ్లం. ఇంటి ముందు ఎర్ర చీమలు కనిపించినా వాటిని తొక్కకుండా జాగ్రత్తగా దాటుతాం. కానీ ఒడిశా, ఛత్తీస్ గఢ్, పరిసర అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులు, ఆదివాసీలకు మాత్రం ఎర్రచీమలంటే భయం లేదు సరికదా వాటిని చూస్తే నోరూరుతుంది! ఎర్ర చీమలు ఎక్కడున్నాయో వెతికి పట్టుకొని మరీ చట్నీ చేసుకొని లొట్టలేసుకుంటూ తినేస్తారు! అందుకే ఈ వెరైటీ వంటకం తయారీ వీడియో ప్రస్తుత నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇన్ స్టా గ్రామ్ లో ఏకంగా 25 మిలియన్లకుపైగా వ్యూస్ సాధించి దుమ్ము రేపుతోంది. ఫుడ్ గయ్ రిషీ పేరుతో ఓ ఇన్ స్టాగ్రామ్ వ్లాగర్ తాజాగా ఒడిశాలో ఓ గిరిజన కుటుంబం ఎర్ర చీమలను పట్టుకొని చట్నీ తయారు చేసే వీడియోను నెటిజన్లతో పంచుకున్నాడు. ఆ చట్నీ గురించి నెటజన్లందరికీ అర్థమయ్యేలా తయారీ విధానం గురించి వీడియోలో ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో వివరించాడు.

ఆ వీడియోలో ముందుగా ఓ మహిళ చెట్టుపై ఉన్న ఎర్ర చీమల గూడును పొడవాటి కర్ర సాయంతో తెంపి నేలపై పరిచిన బట్టపై పడేసింది. ఆ గూడులో తెల్లటి చీమ గుడ్లు కూడా ఉన్నాయి. ఆ వెంటనే దాన్ని ఓ డబ్బాలో వేసింది. అనంతరం వాటిని ఓ పళ్లెంలో వేసి అందులోంచి చెత్తా చెదారాన్ని తొలగించింది. చివరగా రోట్లో కాసిని ఎండుమిర్చి, ఉప్పు, తరిగిన వెల్లుల్లి, ఉల్లిగడ్డలు వేసి దంచి ఆ మిశ్రమంలో ఎర్ర చీమలు, కాస్త నీరు కలిపి మళ్లీ దంచింది. అంతే.. రుచికరమైన ఎర్ర చీమల చట్నీ రెడీ అయిపోయింది!

ఆ చట్నీని రుచి చూసిన వ్లాగర్ కూడా ఆహా అన్నాడు. ఆ గిరిజన కుటుంబంలోని వారంతా ఉత్త చట్నీనే లొట్టలేసుకుంటూ ఆరగించారు. ఎర్ర చీమల చట్నీ జ్వరాన్ని కూడా తగ్గిస్తుందని స్థానికులు చెప్పారని వీడియోలో వ్లాగర్ పేర్కొన్నాడు. ఈ వీడియోను చూసిన నెటిజన్లంతా అవాక్కవుతున్నారు. కొందరేమో చీమలను చంపి తినడం పాపమని విమర్శిస్తుంటే మరికొందరేమో మనవాళ్లు చైనా నుంచి ఈ డిష్ ను కాపీ కొట్టారా? అంటూ సరదా కామెంట్లు చేస్తున్నారు.

మరోవైపు ఒడిశాలో ప్రజాదరణ పొందిన ఎర్ర చీమల చట్నీకి ఈ ఏడాది జనవరి 2న ప్రతిష్టాత్మక జియోగ్రఫికల్

ఇండికేషన్ అంటే జీఐ ట్యాగ్ లభించింది. వైరల్ వీడియోలో తయారైన చట్నీని జీఐ ట్యాగ్ పొందిన చట్నీ పోలి ఉంది. ఈ చట్నీని ఒడిశావాసులు స్థానికంగా కాయ్ చట్నీ అని పిలుస్తారు.

# ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. కొండచరియలు విరిగిపడి ఇద్దరు తెలుగు యాత్రికుల మృతి!

**ఉత్తరాఖండ్‌లో కుండపోత వర్షాలకు పలు ప్రాంతాల్లో విరిగిపడుతున్న కొండచరియలు**

**చమోలీ జిల్లాలో కొండచరియలు విరిగిపడి.. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికుల మృతి**

**మృతులను నిర్మల్ షాహీ, సత్యనారాయణగా గుర్తించిన పోలీసులు**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుండపోత వర్షాలకు పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. తాజాగా చమోలీ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికులు మృత్యువాత పడ్డారు. మృతులను నిర్మల్ షాహీ (36), సత్యనారాయణ (50) గా అక్కడి పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యంలో కొండచరియలు వారిపై విరిగి పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

కాగా, భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్ వ్యాప్తంగా ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. రుద్రప్రయాగ్–కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కూడా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇవాళ, రేపు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రుద్రప్రయాగ్‌లో ముందు జాగ్రత్త చర్యగా అన్ని పాఠశాలలకు శనివారం సెలవు ఇచ్చేశారు.

# బీఆర్ఎస్ కు మరో షాక్.. కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**బీఆర్ఎస్ కు గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి రాజీనామా**

**రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**

**ఇప్పటి వరకు కాంగ్రెస్ లో చేరిన ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. పార్టీ నేతలు వరుసబెట్టి బీఆర్ఎస్ కు గుడ్ బై చెపుతున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడారు. ఇటీవలే ఏకంగా ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరడంతో బీఆర్ఎస్ తీవ్ర ఒత్తిడికి గురవుతోంది. ఈ క్రమంలో తాజాగా మరో ఎమ్మెల్యే బీఆర్ఎస్ కు షాకిచ్చారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. బీఆర్ఎస్ కు ఆయన రాజీనామా చేశారు. కారు దిగిన ఆయన... హస్తాన్ని అందుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో... ఇప్పటి వరకు కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 7కు చేరుకుంది.

# రేవంత్, చంద్రబాబు భేటిలో చర్చించిన అంశాలు ఇవే..

## డ్రగ్స్ నిర్మూలనకు ఇరు రాష్ట్రాలు సమన్వయంతో..

## పనిచేయాలని నిర్ణయం: తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి

## తెలుగుజాతి హర్షించే రోజు: ఏపీమంత్రి అనగాని సత్యప్రసాద్



**హైదరాబాద్ పెన్ పవర్:**విభజన చట్టంలోని సమస్యలను పరిష్కరించేందుకు రెండు రాష్ట్రాల సీఎస్? లతో ఒక కమిటి..మంత్రులతో మరో కమిటి ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సమావేశంలో అనేక సమస్యలను చర్చించామని తెలిపారు. ఉన్నతస్థాయి కమిటిలో ఇరు రాష్ట్రాల సీఎస్? లతో పాటు మరో ముగ్గురు అధికారులు ఉంటారని తెలిపారు. విభజన సమస్యలు పరిష్కారానికి రెండువారాల్లో అధికారుల స్థాయిలోని కమిటి సమావేశం అవుతుందన్నారు. పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై చర్చించామన్నారు. . ఇక డ్రగ్స్? నిర్మూలనకు రెండు రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నీళ్లు,నిధుల నియామకాల విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేలా ఈ రోజు సీఎంల సమావేశం జరిగిందని మంత్రి శ్రీధర్? బాబు తెలిపారు.. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేదిశగా కమిటీలు సమావేశాలు జరుగుతాయన్నారు.

ఏపీమంత్రి అనగాని సత్యప్రసాద్? మాట్లాడుతూ తెలుగుజాతి హర్షించే రోజని అన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండేందుకు ఈ కమిటీలు పనిచేస్తాయన్నారు. డ్రగ్స్? నిర్మూలను ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా మంచినిర్ణయయన్నారు. ఆంధ్రప్రదేశ్? లో పిల్లల స్కూళ్ల బ్యాగుల్లో కూడా గంజాయి దొరుకుతుందన్నారు.

## ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడి.. ఇద్దరు హైదరాబాదీలు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉత్తరాఖండ్ లో కొండచరియలు విరిగిపడి ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతి చెందారు. ఉత్తరాఖండ్ లోని చమోలీ జిల్లా లోని బద్రీనాథ్ హైవేపై శనివారం (జూలై 6) ఈ ప్రమాదం జరిగింది. మృతులు హైదరాబాద్ కు చెందిన షాహి(36)సత్యనారాయణ (50) లుగా గుర్తించారు. కొద్దిరోజులుగా కురుస్తు్తు భారీ వర్షాలకు బద్రీనాథ్, రుద్రప్రయాగ్,కేదారినాథ్ హైవైపై పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడటంతో రాళ్లు, మట్టి కింద పడి పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. వీరిద్దరు బైక్ పై బద్రీనాథ్ ఆలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా కొండ మీద నుంచి ఒక్కసారిగా పెద్ద పెద్ద బండరాళ్లు పడటంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉత్తరాఖండ్ లోని పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. బ్రదీనాథ్ జాతీయ రహదారిపై చాలా చోట్ల కొండచరియలు

విరిగి పెద్ద పెద్ద బండరాళ్లు రోడ్లపై పడ్డాయి. ఈ ప్రాంతాల్లో నేషనల్ హైవే అథారిటీ , బోర్డర్ రోడ్స్ ఆర్గనేజేషన్ సిబ్బంది రోడ్లను క్లియర్ చేసే చర్యలు చేపట్టారు. కొండచరియలు విరిగిపడటంతో రుద్ర ప్రయాగ్ –కేదారినాథ్ రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## ముగిసిన ముఖ్యమంత్రుల సమావేశం... సమస్యల పరిష్కారం కోసం కీలక నిర్ణయం!

### సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలు వేయాలని నిర్ణయం

### అధికారులతో ఓ కమిటీ, మంత్రులతో మరో కమిటీ వేయాలని నిర్ణయం

### 1.45 గంటల పాటు సాగిన ముఖ్యమంత్రుల సమావేశం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. ఈ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలతో పాటు ఇరు రాష్ట్రాల నుంచి ముగ్గురు చొప్పున మంత్రులు, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. సమావేశం 1.45 నిమిషాల పాటు సాగింది. ముఖ్యమంత్రుల సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇరు రాష్ట్రాలకు చెందిన మంత్రులతో ఒక కమిటీని, అధికారులతో మరో కమిటీని వేయాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల మధ్య సామరస్యపూర్వకంగా చర్చ సాగింది. ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని నిర్ణయించారు.

# ఇలా చేస్తే ముఖంపై మచ్చలు..మొటిమలు రావట..



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖంపై వచ్చిన మొటిమలు, నల్ల మచ్చలు తగ్గడానికి వివిధ రకాల సౌందర్య సాధనాలను ఉపయోగిస్తారు. కొన్ని సందర్భాల్లో అయినా ఫలితం అంతంత మాత్రంగానే ఉంటుంది. మొటిమలతో ఇబ్బందిపడే వారు ఈ టిప్స్ ఫాలో అయితే బ్యూటీ ప్రొడక్ట్స్ వాడకుండానే సహజంగా అందంగా కనిపించే అవకాశం ఉంటుంది. మరి ఆ టిప్స్ ఎంటో ఇప్పుడు తెలుసుకుందాం.

యువత అందానికి ఎంత విలువ ఇస్తారో చెప్పనక్కరలేదు. ఏదైనా ఫంక్షన్? కు వెళ్లాలన్నా..టూర్? కు వెళ్లాన్నా..ఎంతగానో ముస్తాబు అవుతారు. అయితే ఎంత ముస్తాబు అయిన ముఖంపై చిన్న మొటిమ ఉన్నా.. మచ్చలు ఉన్నా వారి చాలా ఇబ్బందిగా ఫీలవుతారు. అలాంటి సమయంలో అందంగా కనిపించడం కోసం చాలా మంది రకరకాల క్రీములను వాడుతూ ఉంటారు.

ఆహారపు అలవాట్లు: ముఖం అందంగా మొటిమలు లేకుండా ఉండాలనుకునేవారు రోజు తీసుకునే ఆహారం విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా డైట్‌లో కూరగాయలు, ఆలివ్ నూనె, తృణధాన్యాలు ఎక్కువ మొత్తంలో ఉండేలా చూసుకోవాలి. అంతేకాకుండా తక్కువగా మాంసం వంటివి తినాలి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అందంగా కనిపించేందుకు అవకాశం ఉంటుంది. మొటిమల సమస్య రాకుండా ఉండాలంటే బరువు కూడా అదుపులో ఉంచుకోవడం ముఖ్యం.


శుభ్రత ముఖ్యం: సాధారణంగా మనం మొబైల్స్, ల్యాప్‌టాప్ వంటి గాడ్జెట్‌లను ఉపయోగిస్తున్నప్పుడు వాటిపై పేరుకుపోయిన దుమ్ము, ధూళిని అంతగా పట్టించుకోము. కానీ వాటిపై చేరే బ్యాక్టీరియా చేతికి అంటుకుని అది ముఖం స్క్రీన్ పైకి చేరుతుంది . ఇలా కూడా మొటిమలు రావడానికి అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా కొన్ని అధ్యయనాల్లో పబ్లిక్ టాయిలెట్ కంటే మొబైల్ స్క్రీన్‌పై ఎక్కువ అపరిశుభ్రత ఉంటుందని తేలింది. కాబట్టి ఫోన్ స్క్రీన్‌తో పాటు ఇతర గాడ్జెట్స్ ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవడం మంచిది.

**ఇలా అస్సలు చేయకూడదు:** కొంతమందికి పదే పదే ముఖానికి చేతులను తాకించే అలవాటు ఉంటుంది. ఫలితంగా చేతులకు ఉన్న క్రిములు ముఖంపైకి చేరి మొటిమలు ఎక్కువవుతాయి. కాబట్టి ముఖం కడుక్కునేటప్పుడు తప్ప మిగతా సమయంలో వీలైనంత వరకు చేతులను ముఖానికి తాకించకుండా ఉండడం మంచిది. వీలైనంత వరకు చేతులను శుభ్రంగా ఉంచుకోవాలి. ఇలా చేయడం వల్ల పొరపాటున ముఖంపై చేతులు టచ్ చేసిన ఎటువంటి బ్యాక్టీరియా ఫేస్ పైకి చేరదు. దీంతో ముఖంపై మొటిమలు రాకుండా ఉండొచ్చు.

ఫేస్ వాష్: రోజులో రెండు సార్లు ఫేస్ వాష్ చేసుకోవడం చాలా తక్కువ మంది చేస్తుంటారు. మార్నింగ్ నిద్ర లేచిన వెంటనే ఒక సారి అయితే, నైట్ పడుకునే ముందు రెండవ సారి. అయితే ముఖంపై మొటిమలు రావడానికి ఇలా రెండుసార్లు ముఖం కడుక్కోవడం కూడా ఓ కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖాన్ని రోజుకు రెండు సార్లు శుభ్రం చేసుకోవడమే కాకుండా తప్పకుండా చెమట ఎక్కువగా వచ్చినప్పుడు అంత కంటే ఎక్కువ సార్లు ఫేస్ వాష్ చేసుకోవాలి. దీంతో ముఖంపై దుమ్ము, జిడ్డు తొలగిపోయి చర్మ రంధ్రాలు మూసుకుపోకుండా ఉంటాయి. మొటిమలు కూడా ఏర్పడవు. అయితే ఈ క్రమంలో మీరు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే చర్మ తత్వానికి సరిపడే క్రీములను మాత్రమే ఫేస్ వాష్ కోసం సెలెక్ట్ చేసుకోవాలి.

# డయాబెటిస్? అంటే ఏమిటి.. ఎన్ని రకాలు.. ఎందుకొస్తుందో తెలుసా..






**హైదరాబాద్ పెన్ పవర్:** :హైటెక్? యుగంలో టైం మనిషిని ఉరుకులు పెట్టిస్తుంది. ఆఫీస్, ఇల్లు.. ఈ రెండింటి మధ్యలో ట్రాఫిక్…రోజంతా బిజీ బీజీగా గడుపుతున్నారు. ఒత్తిడితో చాలా సతమతమవుతున్నారు. ఆఫీసుకు వెళ్లడంతోనే గబాగబా కంప్యూటర్? ఆన్? చేయడం.. ఏసీకింద కూర్చోవడం.. వర్క్?తో కుస్తీ పడటం. అయినా సరే.. శరీరానికి చెమట పట్టదు. అందుకే చెమట పట్టకుండా పనిచేస్తున్నాం కాబట్టి నీకు తోడుగా నేనున్నానని చెబుతూ దయాబెటిస్? వచ్చేస్తుంది. అదేనండి షుగర్? వ్యాధి. ఇక ఇది మనతో ఫ్రెండ్? షిప్? మొదలు పెట్టిందా అంటే ఏమీ తిననివ్వదు. నీవేం తినద్దు అంటే హెచ్చరిస్తూ.. నోటికి తాళం వేసింది. కాని అది మాత్రం మన శరీరాన్ని మాత్రం ఎంచక్కా ఆరగిస్తుంది దయాబెటిస్? . ఇంతకూ దయాబెటిస్? అంటే ఏమిటి.. అది ఎన్నిరకాలుగా ఉంటుందో తెలుసుకుందాం. . .

శరీరంలో ఉపయోగపడకుండా మిగిలిపోయిన చక్కెర సాధారణ స్థితి కంటే … ఎక్కువ మోతాదులో రక్తంలో ఉండటాన్ని దయాబెటిస్ అంటారు. దయాబెటిస్ టైప్-1,2,3 అని మూడు రకాలుగా ఉంటుంది.

టైప్ 1 :ఇన్సులిన్ డిపెండెంట్ దయాబెటిస్ ఎక్కువగా పిల్లల్లో వస్తుంది. శరీరంలోని క్లోమ గ్రంథిలో బీటా సెల్ నుంచి వచ్చే ఇన్సులిన్ ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయినప్పుడు ఇది వస్తుంది. ఇన్సులిన్ కలిసినప్పుడే షుగర్ శక్తిగా మారుతుంది. దీని ఫలితంగా శరీరంలో శక్తి ఉండదు. ఇక శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి లేదు కాబట్టి.. అప్పుడు బయటి నుంచి అందించాల్సి ఉంటుంది.

టైప్- 2 : నాన్ ఇన్సులిన్ డిపెండెంట్ దయాబెటిస్. అవసరమైన మోతాదులో ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడం వల్ల వచ్చేది టైప్ 2. సాఫ్ట్? వేర్ ఇంజినీర్లు, ఊబకాయంతో ఉన్నవాళ్లలో, కాల్ సెంటర్లు, మార్కెటింగ్ వంటి రంగాలలో పని చేసే ఉద్యోగుల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది.

టైప్3దయాబెటిస్: గర్భిణులకు వస్తది. దయాబెటిస్? ను నయం చేసే చికిత్స లేదు. కానీ, మంచి జీవనశైలి, డైట్ కంట్రోల్ చెయ్యొచ్చు. అందరిలాగే ఆరోగ్యంగా ఉండొచ్చు.

పని ఒత్తిడిలో సమయానికి తిండి తినకపోవడం.. ఆకలిని చంపుకోవడం.. లేదా ఎక్కువుగా తినడం.. ఎక్కువుగా ఆయిల్? ఫుడ్? తినడం వంటి కారణాల వలన దయాబెటిస్? వస్తుంది. అయితే సాధారణ దయాబెటిస్ పేషంట్? కి జనరల్, ఐడియల్ డైట్, తిండిని బ్యాలెన్స్ చెయ్యడమే దీనిఫార్ములా. ఏది తిన్నా మరీ ఎక్కువ కాకుండా…మరీ తక్కువ కాదన్నమాట. అయితే, మీ మెడికల్ కండిషన్ మీద సందేహం ఉంటే… డాక్టర్ని సంప్రదించిన తర్వాతే డైట్ ని అనుసరించాలి.

ఇక హైదరాబాద్ నగరంలో 30 లక్షలకు మించి దయాబెటిస్ వారు ఉన్నారని %Health surveys% చెబుతున్నాయి. అంటే మొత్తం జనాభాలో మూడో వంతు అన్న మాట. హైదరాబాద్ నగరం దేశానికి రెండో రాజధాని మాట ఏమో గానీ%శ్రీ%షుగర్ / Diabetic capital అని పేరు వచ్చేసింది. ప్రతి మూడో వ్యక్తికీ షుగర్ ఉంటోంది అని తేలింది.